




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 260 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 27 మే 2025 వెల : 5/-రూ॥


VOLUME :11 ISSUE : 260 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 27 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...



### ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు



- దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
- క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి

**పెన్ పవర్ డెస్క్:**భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు.ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు

వివరాలు 2లో..

## దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట

- 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి దేశ లక్ష్యమన్న చంద్రబాబు
- దేశీయంగా సౌర పరికరాల తయారీ సామర్థ్యం పెంపుపై కేంద్రం దృష్టి
- సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వ సమగ్ర విధానం
- రాష్ట్రంలో లక్షల ఉద్యోగాల కల్పన



**పెన్ పవర్ డెస్క్:**సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న హరిత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా, స్థానికంగానే సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనేది మన దేశపు సమున్నత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల పరికరాలను దేశీయంగానే తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి అమలుచే స్తోందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని, దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు భారతదేశ సౌర విద్యుత్ తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మరింత మంది తయారీదారులను ఆకర్షించడం ద్వారా, భారతదేశ హరిత ఇంధన పరివర్తన ప్రక్రియలో మన రాష్ట్రం చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదే సమయం లో, ఈ పరిశ్రమల ద్వారా మన రాష్ట్ర ప్రజలకు లక్షలాదిగా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎక్కడకు రమ్మన్నా వస్తా

### కూటమి ప్రభుత్వానికి రోజా సవాల్

- పథకాలన్నీ ఆపేసి అప్పులు, అరాచకాలు చేస్తున్నారని రోజా మండిపాటు
- ఎన్నికల హామీలు గాలికొదిలేశారని ఫైర్
- హామీలను నెరవేరుస్తామని మహానాడులో తీర్మానం చేయగలరా అని ప్రశ్న

వివరాలు 2లో..



## వైఎస్సార్ జిల్లా పేరు మారింది.. జీవో జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

- వైఎస్సార్ జిల్లాకు మళ్లీ పాత పేరు
- 'వైఎస్సార్ కడప జిల్లా'గా మార్పు
- ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మార్పు




**పెన్ పవర్ డెస్క్:**వైఎస్సార్ జిల్లా పేరును 'వైఎస్సార్ కడప జిల్లా'గా పునరుద్ధరిస్తూ ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పునకు సంబంధించి ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తాజాగా జీవో విడుదలైంది. వివరాల్లోకి వెళితే, దివంగత ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్

- అక్రమ మైనింగ్ కేసులో కాకాణికి రిమాండ్
- రిమాండ్ విధించిన వెంకటగిరి కోర్టు
- కాకాణిని నిన్న అదుపులోకి తీసుకున్న పోలీసులు



**పెన్ పవర్ డెస్క్:**క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ ఆరోపణల కేసులో అరెస్టయిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. నెల్లూరు జిల్లా పరిధిలోని

వివరాలు 2లో..

## ఉగ్ర స్థావరాలపై దాడుల తర్వాతే పాక్‌కు సమాచారం ఇచ్చాం

- ఆపరేషన్ సిందూర్‌పై పాక్‌కు ముందే సమాచారం ఇచ్చారనే ఆరోపణలపై స్పందించిన జైశంకర్
- దాడులు ముగిసి, పీఐబీ ప్రకటన వచ్చాకే పాక్ డీజీఎంవోకు తెలిపామన్న మంత్రి
- పార్లమెంటరీ కమిటీ సమావేశంలో విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ఆరోపణలు వాస్తవాలను వక్రీకరించడమేనని వ్యాఖ్య
- దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలని ఎంపీలకు పిలుపు

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:**ఉగ్రవాద స్థావరాలపై భారత్ జరిపిన దాడుల గురించి పాకిస్థాన్‌కు ముందుగా తెలియజేయలేదని, ఆపరేషన్ విజయవంతంగా ముగిసిన తర్వాతే వారికి సమాచారం అందించామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు విదేశాంగ శాఖకు చెందిన పార్లమెంటరీ సలహా కమిటీ సమావేశంలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. దాడులు పూర్తయిన తర్వాత, పీఐబీ ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేశాకే పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్

## నీ స్థాయి ఏంటి.. నువ్వు ఏంటి..

### పేర్ని నానిపై కందుల దుర్గేష్ ఫైర్

- వంశీ చనిపోతే కూటమి ప్రభుత్వం కూలిపోతుందన్న పేర్ని నానిపై కందుల దుర్గేశ్ ఫైర్
- మనుషుల మరణాలతో రాజకీయ ప్రయోజనాలు ఆశించడం దారుణమన్న దుర్గేశ్
- పేర్ని నాని మాటలు అవివేకంగా ఉన్నాయని విమర్శ
- పవన్ సినిమా విడుదల సమయానికే కొందరు వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నేత వల్లభనేని వంశీ మరణిస్తే కూటమి ప్రభుత్వం కూలిపోతుందంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పర్యాటక, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజమండ్రిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సొంత పార్టీ సభ్యులు మరణించినా పర్వాలేదన్న ధోరణిలో వైసీపీ రాజకీయాలు చేయడం దారుణమని మండిపడ్డారు. మాజీ మంత్రి

వివరాలు 2లో..

## భారత్ కే వెళతారా.. వెళ్లండి.. కానీ!

### ఆపిల్ కు ట్రంప్ మరోసారి వార్నింగ్

- భారత్‌లో ఐఫోన్ల తయారీపై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి
- విదేశాల్లో తయారుచేసి అమెరికాలో అమ్మితే 25% సుంకం తప్పదని ఆపిల్‌కు హెచ్చరిక
- ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో ఈ విషయం చర్చించినట్లు ట్రంప్ వెల్లడి
- అమెరికన్ల ఉద్యోగాలకే తొలి ప్రాధాన్యమన్న అధ్యక్షుడు



**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్నాలజీ దిగ్గజం ఆపిల్‌పై మరోసారి తనదైన శైలిలో ఒత్తిడి పెంచారు. ఐఫోన్లను భారత్‌లో కాకుండా అమెరికాలోనే తయారు చేయాలని, లేనిపక్షంలో దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

వివరాలు 2లో..

## ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది... భారత్ ఊరుకుంటుందా? ఈ మోదీ ఊరుకుంటాడా?

- దేశ విభజన నాటి నుంచి భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యమన్న ప్రధాని
- పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ
- పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
- దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
- కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

**పెన్ పవర్ డెస్క్:** దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వ మేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోం దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## కల్యాణ్ గారి సినిమాలు ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవు

- జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత అంటూ ప్రచారం
- పవన్ కల్యాణ్ సినిమాను అడ్డుకోవడానికే అంటూ ప్రచారం
- భగ్గుమన్న పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్
- ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన దిల్ రాజు

**పెన్ పవర్ డెస్క్:**జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు మూసివేయా లని ఎగ్జిబిటర్లు నిర్ణయించా రంటూ ఇటీవల వార్తలు రావడం, దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, ఏపీ సినిమాటోగ్రఫీ

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# డేంజర్ బెల్స్

కరోనా వైరస్ కేసులు దేశ వ్యాప్తంగా పెరుగుతున్నాయి. గత ఇరవై నాలుగు గంటల్లో ఇరవై మూడు కేసులు నమోదయినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండటంతో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వేగంగా వ్యాప్తి చెందే వేరియంట్ కావడంతో తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరింది. తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా టెన్షన్ పట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ లో తాజాగా మరో రెండు కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ఆంధ్రప్రదేశ్ లో నాలుగు కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. విశాఖ, కడప జిల్లాల్లో కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో ఒక కేసు నమోదయింది.

**ఎప్పటి నుంచో ఉందని...**

అయితే 2023 నుంచి ఈ రకం వేరియంట్ జనంలో ఉందని వైద్యులు చెబుతున్నారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే సరైన చర్యలు తీసుకుంటే కరోనా వైరస్ వ్యాప్తిని తగ్గించవచ్చని చెబుతున్నారు. మాస్క్ లు ధరించడంతో పాటు శానిటైజర్ తో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు భౌతిక దూరం కూడా పాటించాలని నిబంధనలను కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. రద్దీ ప్రదేశాల్లో ఖచ్చితంగా మాస్క్ లను ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. భారత్ లోని ఇరవై రాష్ట్రాల్లో కేంద్ర పాలిత ప్రాంతాల్లో కరోనా వైరస్ కేసులు నమోదవుతున్నాయని తెలిపింది.

**ప్రమాదకరమైనది కాదని...**

ఎక్కువగా జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లునొప్పులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడంతో పాటు క్వారంటైన్ లో ఉంటూ చికిత్స పొందేలా ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. మరొకవైపు ఇప్పటి వరకూ భారత్ లో కరోనా వైరస్ తో మరణం నమోదు కాలేదని భారత వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నమ్మవద్దని తెలిపింది. ఇది ప్రమాదకరమైన వేరియంట్ కాదని, దీనికి ఇంట్లో ఉండి చికిత్స చేసుకోవచ్చని సూచించింది. అయితే ప్రజలు మాత్రం గుమికూడకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, స్వీయ నియంత్రణ పాటిస్తే కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. మొత్తం మీద కరోనా వైరస్ డేంజర్ బెల్స్ మాత్రం మోగిస్తూనే ఉన్నాయి.

## ఉగ్ర స్థావరాలపై దాడుల తర్వాతే
# పాక్‌కు సమాచారం ఇచ్చాం

- మొదటి పేజీ తరువాయి

మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు ఈ విషయం తెలియజేశామని ఆయన సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "ఉగ్రవాద స్థావరాలపై దాడులు ముగిసిన అనంతరం పాకిస్థాన్ డీజీఎంవోకు సమాచారం అందించడం జరిగింది. అప్పటికే పీఐబీ నుంచి తొలి ప్రకటన కూడా జారీ అయింది" అని తెలిపారు. విదేశీ పర్యటనలకు వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందాలు దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాల విషయంలో అందరూ ఏకతాటిపై నిలవాలని ఆయన కోరారు. ఉగ్రవాద స్థావరాలపై దాడులకు ముందే పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని జైశంకర్ వ్యాఖ్యానించినట్లు సీఎన్‌బీసీ-న్యూస్18 కథనం పేర్కొంది. దాడుల విషయం ఇస్లామాబాద్‌కు ముందుగానే చెప్పాల్సిన అవసరం ఏముందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చుతూ, ప్రభుత్వం సరైన సమయంలోనే పాకిస్థాన్‌కు సమాచారం అందించిందని ఆయన స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి కాకాణికి
# 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పలు తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, దాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలు ఉపయోగించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానిక గిరిజనులను బెదిరించారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ కేసులో కాకాణిని ఏ4గా పోలీసులు పేర్కొన్నారు. కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన్ను జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఈ ఉదయం ఆయన్ను నెల్లూరులోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నుంచి భారీ భద్రతా ఏర్పాట్ల నడుమ వెంకటగిరి కోర్టుకు తరలించారు. మొత్తం తొమ్మిది పోలీసు వాహనాల కాన్వాయ్‌తో, ప్రత్యేక పోలీసు బలగాల పహారాలో ఆయనను వెంకటగిరికి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, కాకాణికి జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు ఇచ్చారు.

# వైఎస్సార్ జిల్లా పేరు మారింది..
# జీవో జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మరణానంతరం కడప జిల్లాకు ఆయన జ్ఞాపకార్థం 'వైఎస్సార్ కడప జిల్లా'గా నామకరణం చేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 'కడప' పదాన్ని తొలగించి కేవలం 'వైఎస్సార్ జిల్లా'గా వ్యవహరించడం మొదలుపెట్టింది. ఈ చర్యపై అప్పట్లో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలతో పాటు పలు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జిల్లా చారిత్రక గుర్తింపును తొలగించారనే విమర్శలు వెల్లువెత్తాయి.
గతంలో, చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో జిల్లాలో పర్యటించిన సందర్భంలో, తాము అధికారంలోకి వస్తే జిల్లా పేరును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తాజాగా, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ కూడా ఈ అంశంపై ముఖ్యమంత్రికి లేఖ రాశారు. పేర్ల మార్పుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని, 'కడప' అనే పదాన్ని తొలగించి కేవలం వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని ఆయన తప్పుబట్టారు.
ప్రజల నుంచి కూడా ఈ విషయమై పలు విజ్ఞప్తులు అందడంతో, రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి 'వైఎస్సార్ కడప జిల్లా'గా మార్చాలనే స్పష్టమైన అభిప్రాయానికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం అనంతరం తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# ఎక్కడకు రమ్మన్నా వస్తా

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మేలు చేసే పథకాలను నిలిపివేశారని, రాష్ట్రంలో అప్పులు, అక్రమాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆమె ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని నెరవేర్చకుండా చేతులెత్తేశారని ప్రభుత్వంపై ఆమె మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించబోయే మహానాడును ఉద్దేశించి కూడా రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని మహానాడులో ఒక తీర్మానం చేయగలరా? అంటూ ఆమె సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలలో కనీసం ఒక్కటైనా నెరవేర్చినట్లు ప్రజలతో చెప్పించగలరా? అని ప్రశ్నించారు. ఈ
విషయంపై చర్చించేందుకు మంగళగిరి, కుప్పం, పిఠాపురం, హిందూపురం.. ఇలా ఎక్కడికి రమ్మన్నా తాను వస్తానని రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? అని నిలదీశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చింది అక్రమాలు, అప్పులు, అరాచకాలు చేయడానికేనని మాజీ మంత్రి రోజా తీవ్రంగా విరుచుకుపడ్డారు.

## ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది...
## భారత్ ఊరుకుంటుందా? ఈ మోదీ ఊరుకుంటాడా?

- మొదటి పేజీ తరువాయి

గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. "విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.
పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ
ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.
పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# నీ స్థాయి ఏంటి.. నువ్వు ఏంటి..

- మొదటి పేజీ తరువాయి

పేర్ని నాని మాటలు చాలా అవివేకంగా ఉన్నాయని, మనుషులు చనిపోవాలని కోరుకుంటున్నారా? అని మంత్రి దుర్గేశ్ ప్రశ్నించారు. ఒక వ్యక్తి మరణం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని చూడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే కుదరదని, ఎక్కడైనా తప్పు జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అంతేగానీ వ్యక్తులు చనిపోవాలని తాము కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. సినిమా థియేటర్ల బంద్‌ను కొందరు సినీ ప్రముఖులు తప్పుగా చిత్రీకరిస్తున్నారన్న ఆరోపణలపైనా కందుల దుర్గేశ్ స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమా విడుదలయ్యే సమయానికే కొందరు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. వాస్తవానికి సినిమా హాళ్లు బంద్ పాటించడం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త సినిమాలు విడుదలైనప్పుడు టిక్కెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తామని హామీ ఇచ్చారు. అయితే, 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం' అని కొందరు సినీ పరిశ్రమ వ్యక్తులు చెప్పడాన్ని అహంకారపూరిత వైఖరిగా పరిగణిస్తామని అన్నారు. పవన్ సినిమా విడుదల కాకముందే, మానవత్వం లేకుండా ఆ సినిమా గురించి మాట్లాడటం పేర్ని నాని దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమని విమర్శించారు.

## దేశంలో 1000 దాటిన
# కరోనా కేసులు...

- మొదటి పేజీ తరువాయి

తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

## కల్యాణ్ గారి సినిమాలు ఆపే
# దమ్ము, ధైర్యం ఎవరికీ లేవు

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం తెలిసిందే. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై నిన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మీడియా ముందుకు వచ్చి తన స్పందన తెలియజేశారు. నేడు, మరో ప్రముఖ నిర్మాత దిల్ రాజు మీడియా సమావేశం నిర్వహించి ఈ వ్యవహారంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత అనేది దుష్ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ గారి సినిమాలు ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవని అన్నారు. ఎగ్జిబిటర్లకు సంబంధించిన వ్యవహారం పక్కదారి పట్టి, పవన్ కల్యాణ్ సినిమాను టార్గెట్ చేస్తున్నారు అనే కోణంలో తప్పుడు ప్రచారం జరిగిందని దిల్ రాజు వివరించారు. ఇందులో తన పేరు ప్రత్యక్షంగా ఎక్కడా వినిపించకపోయినా, పరోక్షంగా తన గురించి చర్చించుకుంటున్నారని అందరూ అనుకుంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సినిమా ఆపాలన్న ఆలోచన ఎవరికీ రాదని, సినిమా థియేటర్లు మూసివేయడం అనేది జరగని పని అని స్పష్టం చేశారు. నా 30 ఏళ్ల సర్వీసులో థియేటర్లు మూసివేయడం అనేది ఇప్పటిదాకా చూడలేదు అని అన్నారు. కొన్ని సమస్యలు పరిష్కరించుకోవడానికి షూటింగులు ఆపుకున్నామే కానీ, ఇలా థియేటర్ల మూసివేత వరకు ఎప్పుడూ వెళ్లలేదని తెలిపారు. ఈ ఎపిసోడ్ అంతా పవన్ సినిమాను అడ్డుకోవడం కోసమే అన్నట్టుగా మారిపోయిందని, ఇదే కోణంలో ప్రభుత్వాలకు కూడా సమాచారం వెళ్లిందని, ఇందులో ఎవరి ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయో కానీ, వారు భక్తితోనే, భయంతోనే తప్పుడు సమాచారం చేరవేశారని దిల్ రాజు ఆరోపించారు. ఇదే అంశంలో ఏపీ మంత్రి దుర్గేశ్ గారు తనతో మాట్లాడారని, థియేటర్లు మూసివేయరని ఆయనకు అప్పుడే చెప్పానని వెల్లడించారు. ఇటీవల సినీ పరిశ్రమకు సంబంధించిన జాయింట్ మీటింగ్ లోనే థియేటర్ల అంశంపై స్పష్టత వచ్చిందని, ఈలోపే కొందరు ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం అందించడం వల్ల ఇది వివాదం రూపుదాల్చిందని దిల్ రాజు పేర్కొన్నారు. మే 30న భైరవం, జూన్ 5న కమల్ హాసన్ గారి సినిమా, జూన్ 12 పవన్ కల్యాణ్ గారి సినిమా, జూన్ 20 కుబేర సినిమాలు ఉన్నాయి... జులై, ఆగస్టులో కూడా కొత్త చిత్రాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా థియేటర్లు మూసివేసుకుంటారా? అని ప్రశ్నించారు. అలా చేస్తే ఎగ్జిబిటర్లకే కదా నష్టం అని అన్నారు. సినిమా ప్రదర్శనలకు సంబంధించి పర్సంటేజి విధానం కావాలని ఎగ్జిబిటర్లు ఫిలిం చాంబర్ కు లేఖ ఇచ్చారని, అయితే, ఏం మాట్లాడితే ఏం జరుగుతుందో అని మా వాళ్లు భయపడ్డారని దిల్ రాజు వెల్లడించారు. పర్సంటేజి విధానం ఉంటే బాగుంటుందని కొందరు చెప్పారని, అదే సమయంలో పర్సంటేజికి సంబంధించి ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వివరించారు. కొందరు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు తూర్పు గోదావరి జిల్లాలో సమావేశమయ్యారని తెలిపారు. గత ఆరు నెలలుగా వారికి వస్తున్న రెవెన్యూ గురించి అడిగామని అన్నారు. ఎగ్జిబిటర్లకు ఏం కావాలో అడగడంలో తప్పులేదని తెలిపారు.

## భారత్ కే వెళతారా..
# వెళ్లండి.. కానీ!

- మొదటి పేజీ తరువాయి

భారత్ సుంకాలు లేని ఒప్పందాలను ప్రతిపాదించినప్పటికీ, దేశీయంగానే ఉత్పత్తి జరగాలన్నది తన కోరిక అని ట్రంప్ తేల్చిచెప్పారు. అణుశక్తిపై కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసే కార్యక్రమం కోసం వైట్ హౌస్ ఓవల్ ఆఫీస్‌లో ఉన్న సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో జరిగిన సంభాషణను ప్రస్తావిస్తూ, "టిమ్ ఇలా చేయరని నేను భావించాను. భారత్‌లో ప్లాంట్లు నిర్మించబోతున్నట్లు ఆయన చెప్పారు. 'సరే, భారత్ కు వెళతారా.. వెళ్లండి... కానీ సుంకాలు లేకుండా ఇక్కడ (అమెరికాలో) అమ్మలేరు' అని నేను చెప్పాను" అని ట్రంప్ తెలిపారు. ఐఫోన్ల గురించి తాము మాట్లాడుతున్నామని, వాటిని అమెరికాలో అమ్మాలంటే, అవి అమెరికాలోనే తయారుకావాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన నొక్కి చెప్పారు. మొదట ఆపిల్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించిన ట్రంప్, ఆ తర్వాత ఈ సుంకం బెదిరింపును శాంసంగ్, హువావే వంటి అన్ని స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలకు వర్తింపజేస్తూ, "ఆ ఉత్పత్తిని తయారుచేసే ఎవరికైనా ఇది వర్తిస్తుంది, లేకపోతే అది న్యాయంగా ఉండదు" అని అన్నారు. ఈ సుంకాలు 2025 జూన్ నెలాఖరు నాటికి అమల్లోకి వస్తాయని తెలుస్తోంది. అదే రోజు అంతకుముందు ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో కూడా ట్రంప్ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. "అమెరికాలో విక్రయించే వారి ఐఫోన్లు భారత్‌లోనో, మరే ఇతర దేశంలోనో కాకుండా అమెరికాలోనే తయారవ్వాలని నేను ఆశిస్తున్నాను. అలా జరగని పక్షంలో, ఆపిల్ కనీసం 25 శాతం సుంకాన్ని అమెరికాకు చెల్లించాలి. అమెరికన్ల ఉద్యోగాలకే మొదటి ప్రాధాన్యం!" అని ఆయన రాశారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# మృతి చెందిన కుటుంబానికి టిడిపి నేతలు ఆర్థిక సాయం



**పెన్ పవర్ కారంపూడి మే 26:**

మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి నేతలు అన్నారు. కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామనికి చెందిన మిద్దె పోగు చిన్న. బసవయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వారి కుటుంబానికి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య సారధ్యంలో వారికి పదివేల రూపాయలను మట్టి ఖర్చులు నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ పుష్పలత, శివరామ్, గ్రామ అధ్యక్షుడు.వట్టి కొండ వెంకటేశ్వర్లు, పంగులూరి. నీళ్ల అంజయ్య, చిరుమామిళ్ల. శ్రీనివాసరావు, మాదల. సత్యనారాయణ, కొండపల్లి. చిన్న అప్పారావు, పంగులూరి. లక్ష్మయ్య, కిలారి. పవన్, బొల్లినేడి. హరికృష్ణ తదితరులు పాలుగోన్నారు.

# పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే అర్జీలను అధికారులు

## తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 26:**

పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కి విన్నవించారు. 177 అర్జీలు నమోదు కాగా, తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. అర్జీల పరిష్కారంపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. పి జి ఆర్ ఎస్ పై అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. 22%బి% క్యాటగిరీలో పెండింగ్లో ఉన్న 108 అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవోలకు సూచించారు. సాధారణ బదిలీల్లో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయరాదన్నారు. ఆ స్థానంలో పొరుగు జిల్లాల నుంచి అదే హోదాలో వచ్చే వారు ఉంటేనే అనుమతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు విజయవంతం మన బాధ్యత

### నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీసంఖ్యలో తరలి వెళ్లాలి: మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 26:**

చిలకలూరిపేట: దేవని గడప కడపలో జరిగి తొలిమహానాడు విజయవంతం మనందరి ప్రధాన బాధ్యత. తెలుగుదేశం పార్టీ జాతీయఅద్యక్ష ఎన్నిక మొదలు అనేక సంస్థాగత నిర్ణయాలకు కేంద్రబిందువు కానున్న మహానాడు మనకెంతో ప్రత్యేకం. ఈ మహానాడులో యువత, మహిళలు, రైతుల సంక్షేమం సహా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ప్రధాన అజెండాగా పలు నిర్ణయాలను అధినాయకత్వం ప్రకటించనుంది. అదేవిధంగా కూటమిప్రభుత్వ ఏడాది పాలనా విజయాలు, భవిష్యత్ ఆలోచనలపై మహానాడులో సమగ్రచర్చ జరగనుంది. మూడురోజులు కన్నుల పండువగా జరిగే తెలుగుప్రజల మహాపండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. వర్షం వచ్చినా కార్యకర్తలకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీస్, రెవెన్యూ తదితర విభాగాలు, స్థానిక నాయకుల సహాకారంతో మహానాడుకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని చర్యలు చేపట్టారు. కడపలో జరుగుతున్న తొలి మహానాడుకు నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు, నారా.. నందమూరి అభిమానులు భారీసంఖ్యలో తరలివెళ్లి, జయప్రదం చేయాలి. మహానాడుకు వెళ్లినవారు తిరిగి గమ్యస్థానాలకు చేరేవరకు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు పాటించాలి. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో సూచించారు.

# గుంటూరు 21వ డివిజన్‌లో స్పెషల్ శానిటరీ డ్రైవ్ నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్..**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 21వ డివిజన్ లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు స్పెషల్ శానిటరీ డ్రైవ్ నిర్వహించారు. తొలుత కేవిపి కాలనీ, సుశాంక్ గోయల్ కాలనీలో పర్యటించారు. సుశాంక్ గోయల్ కాలనీలో రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మించటం గుర్తించి స్థానిక అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆక్రమణలకు పాల్పడితే సహించమని, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయండని సూచించారు. కాలువలు తీయటం లేదని, ఖాళీ స్థలాలు అధికముగా ఉండటం వలన మురుగు నీరు చేరుతుందని ప్రజలు ఫిర్యాదు చేసారు. ఖాళీ స్థలాలలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. శివారు ప్రాంతాలలో అత్యంత ప్రకాశవంతమైన వీధి దీపాలు ఏర్పాట చేయాలనీ ఎమ్మెల్యే ఆదేశించారు.

**ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....**

21 డివిజన్ మొత్తం స్పెషల్ సానిటరీ డ్రైవ్ నిర్వహించటం జరిగింది. దాదాపు 150 మందితో ఈ డ్రైవ్ చేపట్టటం జరిగిందని, గతంలో ఇక్కడ అనేక సార్లు ఈ డ్రైవ్ చేపట్టామని, ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఎందుకంటె గతంలో అనేక సార్లు ఇక్కడ స్పెషల్ సానిటరీ డ్రైవ్ చేపట్టిన కూడా పరిస్థితిలో మార్పు కనిపించటం లేదు. దీనివలన వారు అనారోగ్యానికి గురవ్వటమే కాక, విష సర్పాలు ఇళ్లలోకి చేరుతున్నాయి. అదేవిధముగా ఖాళి స్థలాలు అలాగే వదిలివేయటం వలన దానిలోకి వర్షపు నీరు చేరి పశువులు, పందులు చేరటం వలన అధ్వానంగా తయారు అయ్యాయి. వీటన్నటిని ఒక 7 రోజుల సమయం పెట్టుకొని మేయర్, కమిషనర్ సహకారంతో డివిజన్ రూపురేఖలు మార్చటానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ వలి (నన్నే), చెన్నంశెట్టి శ్రీకాంత్, గాలేటి బాబు,మల్లెంల మూర్తి, బడే మస్తాన్ వలి, గౌస్ పీర్లు,చంటి, జాహేదా, పుష్ప,జాన్ సైదా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు





**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్...**

కార్యక్రమంనకు విచ్చేసిన ప్రజల వద్ద ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలకు చట్ట పరిధిలో తగిన పరిష్కారం చూపిస్తామని పోలీస్ అధికారులు భరోసా ఇవ్వడం జరిగింది. జ ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు పోలీస్ అధికారులు ఆదేశించారు. జిల్లా నలమూలల నుండి విచ్చేసిన ప్రజలతో పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.అదనపు ఎస్పీ(క్రైమ్స్) కే.సుప్రజ ఫిర్యాదుదారుల వద్దకు నేరుగా వెళ్లి వారి ఫిర్యాదులు స్వీకరించారు. పోలీస్ సిబ్బందికి వచ్చిన ఫిర్యాదుదారులకు వారి ఫిర్యాదులను రాయడంలో సహకరించారు. జ ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు(అడ్మిన్) రమణమూర్తి, కే.సుప్రజ తో పాటు ట్రాఫిక్ డిఎస్పి రమేష్ , ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , వెస్ట్ డిఎస్పీ అరవింద్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలు వద్దు

## - అభివృద్ధి ముద్దు యాగంటి



**మాచర్ల మే 26 (పెన్ పవర్)**

వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఇకనైనా హత్య రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు అందరు సహకరించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు కోరారు. సోమవారం ఆయన మాచర్ల లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హత్య రాజకీయాల వలన అభివృద్ధి కుంటు పడటంతో పాటు,అనేక కుటుంబాలు రోడ్డును పడతాయి అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు... గుండ్లపాడు లో జరిగిన జంట హత్యలు బాధాకరమన్నారు. హత్య చేసిన వారితోపాటు హత్య కాబడిన కుటుంబాల పరిస్థితి ఏమిటన్న విషయం ఒక క్షణం ఆలోచిస్తే జరిగిన నష్టం అర్థమవుతుంది... క్షణికావేశంతో చేస్తున్న హత్యలు ఎన్నో కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న విషయం ఇకనైనా తెలుసుకోవాలని హితవు పలికారు.. ఆధిపత్యం కోసం, మరియు నాయకుల మెప్పుకోసం ఒకరినొకరు హత్యలు చేసుకుంటూ పోతే నష్టపోయేది మీ కుటుంబాలే.... ఎటువంటి సమస్యలు ఉన్న కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం అవుతాయని ప్రతి ఒక్కరు గమనించాలి... అభివృద్ధిలో వెనుకబడిన మన మాచర్ల ప్రాంతాన్ని మన ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు ఈ హత్యాకాండ వల్లన కుంటుపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా మాచర్ల ప్రాంతంలోనే ఈ హత్య రాజకీయాలు జరుగుతుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు... ఇప్పటికైనా హత్య రాజకీయాలు ప్రోత్సహిస్తున్నవారు మానుకోవాలని కోరారు. హత్య రాజకీయాలు మానుకొని ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.. పల్లెల్లో రక్తషిక్తం కావడం వలన భయాందోళనలో ప్రజలు ఉండడంతో పాటు అభివృద్ధి పనులు జరగమన్నారు. వెనుకబడిన మాచర్ల ప్రాంతంలో విద్యాపరంగా గణనీయ మార్పులు వచ్చి పిల్లలు మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడుతున్న విషయం పెద్దలు గుర్తించాలని కోరారు. పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దుకుంటే ఆ కుటుంబాలు ఎంతో అభివృద్ధి సాధిస్తాయి. ఒకరినొకరు చంపుకుంటూ పోతే కుటుంబంలోని మహిళలు వారి పిల్లలు అనాధలుగా మారతారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న గొడవలను పెద్దవిగా చేసుకుంటూ వాటిని హత్యల వరకు తీసుకువెళ్లడం మంచి పద్ధతి కాదు. ఇకనైనా పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి వైపు అడుగులు ఉండాలే కాని హత్య రాజకీయాలు ఉండకూడదని కోరారు. ఈ ఫ్యాక్షనిజంలో నా తండ్రిని కోల్పోయి ఎన్ని ఇబ్బందులు పడ్డానో నాకు తెలుసునని యాగంటి ఆవేదన వ్యక్తం చేశారు.... కుటుంబ పెద్ద దూరమైతే ఆయన మీద ఆధారపడిన వంటి భార్యాబిడ్డలు మరియు అతని వృద్ధులైన తల్లిదండ్రులు పడే భాద ఆవేదన మాటలో చెప్పలేమని పేర్కొన్నారు.. గ్రామస్థాయిలో రాజీ పడేందుకు అవకాశం లేకపోతే పై స్థాయిలో పెద్దలు చాలామంది ఉంటారు. ఫ్యాక్షనిజం జోలికి వెళ్లి హత్య రాజకీయాలు చేసుకుంటే పోలీస్ స్టేషన్లో కోర్టులు చుట్టూ తిరిగి సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుంది. అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధిలో పోటీ పడలేకనే రాజకీయంగా ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం హత్య రాజకీయాలు చేసుకోవడం ఇకనైనా మానుకోవాలని సూచించారు.... ఇకనైనా కక్ష కార్పన్యాలు వదిలి గ్రామాభివృద్ధిలో ఒకరికి ఒకరు పోటీపడాలి. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి మిగతా సమయం అంతా గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా ముందుకు అడుగులు వేయాలి..గ్రామ అభివృద్ధితో పాటుగానే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దృష్టి సారించాలి. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్న నినాదాన్ని ఆదర్శంగా తీసుకొని ఇకనుంచి అందరూ పల్లెల్లో ప్రశాంతత నెలకొనేలా కృషి చేయాలి. పదవులు, రాజకీయాలు శాశ్వతం కాదు.. స్నేహాలు, బంధుత్వాలే శాశ్వతం అని యాగంటి మల్లికార్జున రావు గారు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# యోగా దినోత్సవంలో 10 లక్షల మందిని భాగస్వాములను చేయాలి

## - యోగాసనాలతో శోభిల్లిన మల్లవర క్షేత్రం - జిల్లా కలెక్టర్












**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 26**

జూన్ 21వ తేదీన జిల్లాలో 10 లక్షల మంది యోగాసనాలలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ప్రకాశం జిల్లాలో త్రాగు, సాగునీటి అవసరాలు తీరుస్తూ భౌగోళికంగా, ఆధ్యాత్మికంగా ప్రజల జీవన విధానంతో మమేకమై ముందుకు సాగుతున్నది... గుండ్లకమ్మ నది! మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలో ఈ నదిపై నిర్మించిన ప్రాజెక్టు దీనికి ఒక మకుటం. ఈ రిజర్వాయర్ పక్కనే ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఈ ప్రాంతానికి మరింత శోభాయమానంగా;విరాజిల్లుతోంది. ప్రశాంత వాతావరణంతో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ప్రసిద్ధిగాంచిన ఈ క్షేత్రం సోమవారం ఉదయం మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచి జిల్లా ప్రజల దృష్టిని ఆకర్షించింది. యోగాంధ్ర - 2025లో భాగంగా జిల్లా యంత్రాంగం ఇక్కడ యోగాసన కార్యక్రమం నిర్వహించడమే దీనికి కారణం !! ఔను... మందిర ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, స్థానిక శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని యోగాసనాలు వేసి ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. ఈ యోగాభ్యాసన కార్యక్రమంలో 400 మందికిపైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస ఉంచి మనసును, తనువును ఏకం చేసే ప్రక్రియే యోగాభ్యాసనం అన్నారు. ఒత్తిడితో కూడిన నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతితో మమేకం అవుతూ యోగా సాధనే దీనికి ఉత్తమ మార్గం అని ఆమె తెలిపారు. యోగా వలన కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ, ప్రజల్లో దీని పట్ల మరింత ఆసక్తి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ప్రజలకు శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి కూడా ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ సంతోషం, ఆరోగ్యం, సంపన్నవంతమైన సమాజ ఆవిష్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. యోగాభ్యాసనం ఇందులో ఒక భాగం అని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిరణ్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా ఆయుష్ అధికారి బైద్యనాథ్, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు పద్మజాతి, శిరీష, మందిర ఈవో నాగేశ్వరరావు, పతంజలి యోగా;సంస్థ ప్రతినిధులు సుధీర్, రవి, గుప్తా, నాగేశ్వరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ హాజీరా, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, వైద్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం ఆదాయం రూ. 2,38,162/-

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 26**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి ఆదివారం రూ 2,38,162/- లు వచ్చినట్లు శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.1,16,718/- , లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.37,120/- , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.59,260/- , పంచామృత అభిషేకములకు విరాళముల ద్వారా ఆదాయం రూ.22,064/-శ్రీ స్వామివారికి శ్రీపాద కానుకల ద్వారా 3000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## రిటైర్డ్ టీచర్ గోవిందయ్యను ఆహ్వాన పత్రికను అందజేసిన చైతన్య రెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 26**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు జూన్ 1న నిర్వహించబోయే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంనకు హాజరుకావాలని పాఠశాలలో పనిచేసిన రిటైర్డ్ టీచర్ గోవిందయ్యకు ఆహ్వాన పత్రికను పూర్వ విద్యార్థులు చైతన్య రెడ్డి, రిటైర్డ్ టీచర్ కృష్ణమోహన్ అందజేశారు

## భూమి కొలతలు నిర్వహించే హద్దులు తేల్చండి

### యద్దలపాడు గ్రీవెన్స్‌లో రెండు వినతులు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 26:**

యద్దలపాడు: రెవెన్యూ కార్యాలయంలో సోమవారం అధికారులు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి రెండు వినతులు అందాయి. స్థానిక 16వ నంబర్ జాతీయ రహదారి నుండి విశ్వనాథుని కండిక వరకు సమగ్ర సర్వే నిర్వహించి డొంకమార్గం హద్దుల్ని నిర్ధారించాలని జాలాది నీటిసంఘం అధ్యక్షుడు పోపూరి రాఘవయ్య, మాజీ పంచాయతీ ఉపసర్పంచ్ ముత్తవరపు సుబ్బారావు అందించారు. ఇదే విషయంపై యద్దలపాడు గ్రామ పంచాయతీలోనూ ఈ ఏడాది ఏప్రిల్ 4వ తేదీన జరిగిన సాధారణ సమావేశంలో పంచాయతీ సర్పంచ్ కారుచోల హేమ అధ్యక్షతన 9 సభ్యులతో తీర్మానించిన ప్రతితో పాటు వినతిని తహసీల్దార్‌కు అందించినట్లు వారు తెలిపారు. అలాగే తన పట్టాభూమిలో కొలతలు తగ్గాయని, వాటికి సర్వే నిర్వహించి ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలని కోరుతూ ఉన్నవ గ్రామానికి చెందిన గోగినేని శ్రీనివాసరావు తహసీల్దార్‌కు వినతి సమర్పించాడు. సర్వేకు సంబంధించిన ఈరెండు వినతుల్ని త్వరలోనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జెట్టి విజయశ్రీ తెలిపారు.

## కదిరి పార్థసారథికి పోలేరమ్మ నవగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి ఆహ్వానించిన దేవస్థాన కమిటీ సభ్యులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 26**

సిఎస్ పురం మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో ఈనెల 28 నుండి జరిగే శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ ,పోతురాజు,నవ గ్రహ ప్రతిష్టా మహోత్సవానికి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ -కరస్పాండెంట్ కదిరి పార్థసారథి గారిని దేవస్థానం కమిటీ సభ్యులు సోమవారం శీలంవారిపల్లి లో కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీను,కె బాబు, తిరుపతయ్య, జమకాల మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత సదస్సులో విరివిగా పాల్గొనండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె. మాబు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 26**

జాతీయ సమైక్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు సూచించారు. సోమవారం నాడు సుందరయ్య భవనం లో జరిగిన పార్టీ నగర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నగరకార్యదర్శి వర్గ సభ్యులు జి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మాబు మాట్లాడుతూ గత నెల 22న జరిగిన పెహల్గం ఘటనను ప్రధాని మోడీ; మత రాజకీయం చేస్తున్న వైనం జాతీయ సమైక్యతకు; భంగం వాటిల్లేదిగా ఉందన్నారు. ఉగ్రవాదుల అణచివేత పేరున సాగిన పాకిస్తాన్ యుద్ధం అంశంలో, కాల్పుల విరమణ విషయంలో; ఆపరేషన్ సింధూర్ అంశం లో ట్రంప్ జోక్యం విమర్శలకు తావిస్తుందన్నారు. ఉగ్రవాద చర్యలను మతాలకు అపాదించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. యుద్ధం వద్దు, శాంతి సామరస్యంతో పరిష్కారం చేసుకువాలని సూచించిన కమ్యూనిస్టులను శత్రువులుగా పరిగనిస్తున్నారని ఆరోపించారు.మోడీ ప్రభుత్వం ట్రంప్ నే విశ్వ గురువుగా భావించి సలాం కొడుతున్నారని, ఆపరేషన్ సింధూర్ జయప్రదం అయిందని ప్రకటించాక కూడా కాల్పులు ఎందుకు జరిగాయని ఉన్నట్లుండి ఎందుకు విరమించారన్న ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడంలో భారత ప్రభుత్వం విఫలం అయిందన్నారు . కేవలం; వాణిజ్య ప్రయోజనాల కోసమే కాల్పుల విరమణ చేసినట్లు ట్రంప్ తాజాగా ప్రకటించారని,మొత్తం ఈ ఘటనను పార్లమెంటు సమావేశం జరిపి మోడీ వాస్తవాలను ప్రజలకు ప్రకటన చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు. తెలుగు దేశం ఎన్డీఏ భాగస్వామిగా బిజెపి మతోన్మాదానికి వంత పాడుతున్నదని,తిరంగా యాత్ర పేరుతో బిజెపి పిలుపునిస్తే రాష్ట్రంలో, అధికారులు,అధికారిక కార్యక్రమంగా మార్చి లౌకిక శక్తులను ఎవరిని కలుపుకోకుండా ప్రజల్లో మతోన్మాదాలకు ఆదరణ కల్పిస్తున్నదని ఆరోపించారు. మోడీకి; తలొగ్గిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం లేదని,తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, జనసేన పార్టీలోని లౌకిక ప్రజా తంత్ర శక్తులు మతోన్మాదానికి వ్యతిరేకంగా;




మతసామరస్యం, దేశ సమైక్యత ,రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని సిపిఎం పిలుపునిస్తున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ సదస్సు జూన్ 1 ఆదివారం సాయంత్రం 5 గంటలకు సుందరయ్య భవన ఆవరణలో జరుగుతున్నదని, పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్; కే ఎస్ లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా; పాల్గొంటున్నారని పేర్కొన్నారు. మధ్యతరగతి అభ్యుదయ శక్తులు లౌకికవాదులు మతసామరస్యాన్ని కోరుకునేవారు వివిధ తరగతుల ప్రజానీకం అందరు కూడా;పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛమైన రక్షిత మంచినీరు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే స్మార్ట్ మీటర్లు బిగింపును తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. అర్హుల పేదలకు రెండు సెంట్లు ఇవ్వాలని అనర్హుల పేరుతో సుమారు పదివేల మందిని తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారని అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని; కోరారు.;ఈ స్థానిక సమస్యల ఆందోళనకు ప్రజ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి; సభ్యులు తంబి శ్రీనివాసులు; ,నగర కమిటీ సభ్యులు బివి రావు, కే శ్రీనివాసులు తరులు పాల్గొన్నారు.

# కొమరోలులో ఏపీఎస్ఆర్టీసీ కార్గో సేవలు

ఏపీఎస్ఆర్టీసీ ద్వారా మెరుగైన కార్గో సేవలు.
కార్గో సర్వీస్ పై అధిక ఫీజులు వసూలు చేయడం చట్టరీత్యా నేరం.
కార్గో పార్సిల్ బుక్ చేసిన సమయంలోను పార్సిల్ డెలివరీ సమయంలోనూ వచ్చే మెసేజ్లను వినియోగదారులు గమనించాలి.
కార్గో నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటాం.
గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రశేఖర రావు.



**కొమరోలు పెన్ పవర్ మే 26.**

కొమరోలు పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ కార్గో సేవల సౌకర్యం కల్పించినట్లుగా గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రశేఖర్ రావు తెలిపారు. ఇప్పటివరకు గిద్దలూరు డిపోకే పరిమితమైన కార్గో సేవలు ఇకనుంచి కొమరోలు పట్టణం ద్వారా కూడా వినియోగదారులకు అందించేందుకు ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ కార్గో ద్వారా దూరప్రాంతాలకు వస్తువులను పంపించడం ,ఇతర ప్రాంతాల నుంచి కొమరోలుకు వచ్చిన వస్తు సామాగ్రి పార్సిల్స్ ను వినియోగదారులకు అందించే ఏర్పాట్లు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు, రైతులు, ఉద్యోగస్తులు, సాధారణ ప్రజలు కూడా వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు .కార్గో పార్సిల్ బుక్ చేసిన వెంటనే వినియోగదారునికి ఏపీఎస్ఆర్టీసీ నుంచి మెసేజ్ వస్తుందని, అందులో ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించిన ఫీజుకు మించి అధికంగా వసూలు చేసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేసిన ఎడల వెంటనే తనకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే చర్యలు తీసుకొని వినియోగదారులకు న్యాయం చేస్తానని ఆయన తెలిపారు .కావున వినియోగదారులు కార్గో పార్సిల్ బుక్ చేసిన వెంటనే ఫోన్ నెంబర్ కి వచ్చే మెసేజ్ ను తప్పనిసరిగా చూడాలని ,అంతేకాక పార్సిల్ డెలివరీ సమయంలో అధిక ఫీజులు వసూలు చేసిన వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని డిపో మేనేజర్ వినియోగదారులను కోరారు. వ్యాపార నిమిత్తం కాకుండా కేవలం వినియోగదారులకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందించాలనేలక్ష్యంతో కార్గో సర్వీస్ ను కొమరోలులో ఏర్పాటు చేసినట్లుగా ఆయన చెప్పారు. కావున కార్గో సర్వీస్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన నిర్వాహకులు ఏపీఎస్ఆర్టీసీ నియమ నిబంధనలకు లోబడి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి ఏపీఎస్ఆర్టీసీ లక్ష్యం నెరవేరే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

## జిజిహెచ్‌లో ముగిసిన వల్లభనేని వంశీ వైద్య పరిక్షలు






**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్..**

వంశీ ని జిజిహెచ్ నుంచి తిరిగి విజయవాడ జైలుకు తరలింపు. వంశీ కు ఊపిరితిత్తులకు సంబంధించిన పరిక్షలు చేసిన వైద్యులు.

## కడప మహానాడు కి 10 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 26:**

కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు 2025 కి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ గారు 10 లక్షలు రూపాయలు విరాలాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ కి అందచేశారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత జరిగే మొట్ట మొదటి మహానాడు ని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు రాష్ట్ర నలుమూలల నుండి కడప వచ్చే వారికి బస,భోజన ఏర్పాటు లో ?ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు;తెలియచేసారు.

## తొలిసారిగా పల్నాడు జిల్లా పర్యటనకు వచ్చిన 104 రీజనల్ మేనేజర్ కలీం





**పెన్ పవర్, మే 26, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో**

104 ను గతంలో అరబిందో యాజమాన్యం నిర్వహించేది ఈనెల 16న భవ్య యాజమాన్యం టేకోవర్ చేసుకోవటం జరిగింది. ఈ క్రమంలో నూతన యాజమాన్యమైన భవ్య సంస్థ రీజనల్ మేనేజర్ అయిన కలీం పల్నాడు జిల్లాను తొలిసారిగా సందర్శించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ కలీం ను సిబ్బంది సాదరంగా ఆహ్వానించి ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించారు. రీజనల్ మేనేజర్ ను సత్కరించిన వారిలో పల్నాడు జిల్లా డి ఎం విజయ్ కుమార్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్ దావీదు, పెద్దిరాజు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ఎం కలీం పల్నాడు జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తదనంతర%ళి% యల్లమందలో గల నరసరావుపేట ఎమ్ ఎమ్ యు ను సందర్శించి వైద్య సిబ్బంది మరియు రోగులతో మాట్లాడి వైద్యం అందించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.

# సముద్రతీరంలో మొక్కల సాగు విధివిధానాలపై ప్రారంభమైన 3 రోజుల శిక్షణ తరగతులు

### శాస్త్రవేత్త డాక్టర్.ఎల్.సతీష్ ఆధ్వర్యంలో శిక్షణతరగతులు ప్రారంభం






**గుడ్లూరు, పెన్ పవర్, మే 26:**

మండలంలోని కర్లపాలెం గ్రామం, రామాయపట్నం పోర్ట్ సమీప ప్రాంతంలో స్కంద మెరైన్ ఆల్గే సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సముద్రతీరంలో ప్రత్యేకంగా సాగు చేయుచున్న సముద్ర మొక్కల (సీ వీడ్) సాగు విధివిధానాల గురించి మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. డాక్టర్.ఎల్.సతీష్ శాస్త్రవేత్త సీ.ఎస్.ఐ.ఆర్, సీ.ఎస్.ఎం.సీ.ఆర్.ఐ మండపం వారి పర్యవేక్షణలో ఈ నెల 26వ తేదీ నుండి 28 వరకు క్షేత్ర సందర్శన మరియు ఆచరణాత్మక శిక్షణ కార్యక్రమం మొదటిరోజు శిక్షణ తరగతులలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ నుండి వచ్చిన మత్స్యకారులకు మరియు మత్స్యశాఖ అధికారులకు సముద్రపు నాచు మొక్కల పెంపకంపై మరియు వాటి ప్రాముఖ్యతల గురించి, ప్రస్తుతం మార్కెట్లో సీ వీడ్ పై ఉన్న మార్కెట్ స్ట్రాటజీ గురించి డాక్టర్ సతీష్ అందరకీ వివరించారు. అదేవిధంగా స్కందామెరైన్ ఆల్గే సొల్యూషన్స్ సంస్థ సభ్యులు ప్రస్తుతం ఈ ప్రాంతంలో చేయుచున్న సీ వీడ్ సాగు ఎప్పటినుండి ఏవిధంగా చేయుచున్నారో అందరికీ తెలియజేసిఉన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ సతీష్ ఈ ప్రాంతంలో సముద్ర మొక్కల పెంపకానికి అనువుగా ఉంటుందని ఆరు నెలలు రీసెర్చ్ చేసి ముందుగా గుర్తించారని, మరియు వారి సాంకేతిక సలహాలు సూచనలతో ఈ సాగును ఇక్కడ చేయడం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి.వి.శ్రీనివాసరావుతో పాటు మత్స్యశాఖ అధికారులు, వీ.ఎఫ్.ఏలు, సాగర్ మిత్రాలు మత్స్యకారులు మహిళా మత్స్యకారులు మొత్తం 38 మంది కోనసీమ జిల్లా నుండి రావడం జరిగిందన్నారు. మొదటిరోజు శిక్షణలో భాగంగా పెంపక విధానాలలో సముద్రపు మొక్కల పెంపకం విధానంలో లాంగ్ లైన్ విధానంలో సీడింగ్ గురించి మరియు ట్యూబ్ లైన్ విధానంలో సీడింగ్ గురించి ఆచరణాత్మక శిక్షణను అందరి చేత చేయించడం జరిగినదన్నారు. బోటు సహాయంతో సముద్రంలో ఉన్న సముద్రుడు నాచు మొక్కల క్షేత్రాన్ని సందర్శించడం జరిగినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు ఎం.నాగేశ్వరావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి



లక్ష్మణ్ నాయక్, వీ.ఎఫ్.ఏ లు మరియు సాగర్ మిత్రులు, స్థానిక గ్రామ సర్పంచ్ చాపల రమణయ్య, సెక్రటరీ ప్రసాద్, మత్య సహకార సంఘ అధ్యక్షులు, ఎం.ఎస్.ఎస్.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష

### బాధితురాలికి అరులక్షలు పరిహారం -ఒంగోలు పోక్సో కోర్టు జడ్జి శైలజ తీర్పు



**వేటపాలెం,పెన్ పవర్,మే 26**

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది . 2023 నవంబర్ లో బాపట్ల జిల్లా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 9వ తరగతి చదువుతున్న బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ. 10,000/- జరిమానా జరిమానా విధిస్తూ ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయస్థానం తుది తీర్పు వెలువరించిన అనంతరం జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాపట్ల జిల్లా వేటపాలెంలో తన తల్లితండ్రులతో పాటు నివాసం ఉంటూ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9 వతరగతి చదువుకుంటున్న 13 సంవత్సరాల మైనర్ బాలికను వారి ఇంటి సమీపంలో ఉండే ముద్దాయి తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు %ఐ/ం% కోటయ్య, వయస్సు 65 సం.లు మాయ మాటలతో లోబరుచుకొని అత్యాచారానికి పాల్పడ్డాడు. ముద్దాయి నిర్వహిస్తున్న సిమెంట్ రాళ్ళ తయారీ ప్రదేశంలో ఆడుకోవడానికి వెళ్ళే మైనర్ బాలిక పై పలుమార్లు అత్యాచారంకు పాల్పడ్డాడు. ఎవరికైనా చెపితే చంపేస్తాను అని బెదిరించడంతో జరుగుతున్న దారుణం గురించి ఎవ్వరికీ చెప్పలేదు. బాలిక కడుపునొప్పితో బాధపడుతుండడంతో స్థానిక ఆసుపత్రిలో చూపించారు. ఈ తరుణంలోనే బాలిక.. గర్భవతి అని తెలిసింది. ఇక ఈ ఘటన గురించి తెలుసుకుని 2023 నవంబర్ 17న తగు చర్య నిమిత్తం బాలిక తల్లి ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గుడిపల్లి సురేష్ కేసు నమోదు చేసారు.కేసు విచారణ అధికారి అప్పటి చీరాల డిఎస్పీ ఎస్. ప్రసాద రావు నేర స్థలాన్ని సందర్శించి, ప్రత్యేక్ష సాక్షులను విచారించి భౌతిక సాక్ష్యాధారాలను సేకరించి ముద్దాయిలు నేరం చేసినట్లు తగిన సాక్షాదారాలతో నిరూపించి 18.11.2023న ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.తదుపరి నిపుణుల నివేదికను పొందుపరిచి సంబంధిత న్యాయ స్థానంలో 03.08.2024 నచార్జ్ షీట్ ఫైల్ చేశారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టులో కేసు విచారణకు వచ్చింది.వాదోపవాదనలు విన్న ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ... ముద్దాయికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ. 10,000/-, జరిమానా విధిస్తువెలువరించారు. మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వ తరపున 6 లక్షల నగదు పరిహారం చెల్లించే విధంగా ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మాట్లాడుతూ బాలికలపై, మహిళల మీద నేరం జరిగితే వేగంగా దర్యాప్తు చేస్తామన్నారు. ఇలాంటి కేసులలో నిందితులకు శిక్షలు పడుతున్నాయన్నారు. మహిళలపై జరిగే నేరాల మీద ప్రత్యేక దృష్టి సారించి కోర్టు ట్రైల్ మానిటరింగ్ నిర్వహిస్తామన్నారు. అందువల్లనే ఏ కేసులోను ముద్దాయి తప్పించుకొనే ఆస్కారం లేకుండా బలమైన సాక్షాలను న్యాయస్థానం ముందు ఉంచగలుగుతున్నామన్నారు. కేసు దర్యాప్తు వేగవంతంగా చేసిన పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు.

## గుంటూరు దేవాలయాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్..**

కాలానుగుణంగా మారిన దైనందీన జీవితంలో ప్రజలు ఆందోళనకర స్థాయిలో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఈ ఒత్తిడి నుంచి బయటపడాలంటే నిత్య దైవారాధాన ఒక్కటే మార్గమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. హనుమజ్జయంతి మహోత్సవాల్లో భాగంగా శ్రీనివాసరావుతోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవనం కొనసాగించవచ్చన్నారు. దేవాలయాల అభివృద్ధికి దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. సమస్యత్మాక ప్రాంతమైన శ్రీనివాసరావుతోట చుట్టుపక్కల ప్రాంతాల్లో దైవ చింతన పెంపోందేలా కృషి చేస్తున్న ఆలయ కమిటీ వారిని మాధవి అభినందించారు. తొలుత మాధవికి ఆలయ పూజారి కోగంటి పవన్ కుమార్ , మహిళా భక్తులు ఘన స్వాగతం పలికారు. మహోత్సవాల్లో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్సులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పుప్పాల నాగయ్య , నారదాసు కోటేశ్వరరావు, పత్తి కొండలు , శివ నాగేశ్వరావు, నరసింహారావు, తోట శంకరరావు , రాసంశెట్టి బుజ్జి , రాయల్ , కోటేశ్వరరావు, ఆంజనేయులు, మోహన్ దాస్ , కనకమహాలక్ష్మి , కేశవదాసు , పాలకాయల శివ , ఆళ్ళ హరి , రాజేశ్వరి , కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో జూన్ 1న తెలుగు సినిమా పాటల పోటీలు



**మాచర్ల మే 26 (పెన్ పవర్)**

గాన గంధర్వుడు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి తెలిపారు. సోమవారం పట్టణంలోని సవేరా లాడ్జి బజార్లో ఉన్న మెడికల్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపికలో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారని,ఎంపికైన గాయనీ గాయకులతో అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండవ బహుమతి రూ. 7,000లు,మూడవ బహుమతి రూ. 5,000లు, నాలుగవ బహుమతి రూ. 4,000లు,5వ బహుమతి రూ. 3,000 రూపాయల నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఎంపికైన మరో 20 మంది గాయనీ గాయకులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి కళాభిమానులు, కళాపోషకులు సంగీత ప్రియులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కోరారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,సహాయ కార్యదర్శి పులుసు శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.పూర్తి వివరాలకు 9505453457,9573786029, 9866537346 నంబర్లను సంప్రదించాలన్నారు.

## మాజీ మంత్రి కాకాణి అరెస్టును ఖండించిన ఎమ్మెల్సీ తూమాటి



**కందుకూరు పెన్ పవర్, మే 26**

ఎవరో ఇచ్చిన అబద్ధపు వాంగ్మూలం ఆధారంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని అరెస్టు చేయడం దుర్మార్గం అని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ని అరెస్టు చేశామని పోలీసు ధృవీకరించారు. ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు గోవర్ధన్ రెడ్డి ని అరెస్టు చేస్తే ఎక్కడ ఉంచారు, ఎక్కడికి తీసుకెళ్తున్నారు అన్న కనీస సమాచారం కూడా లేకుండా గోప్యంగా ఉంచడం చట్ట విరుద్ధమని మాజీ మంత్రిగా పనిచేసిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు కనీస సమాచారం ఇవ్వాలన్న బాధ్యత పోలీసు డిపార్ట్మెంట్ పై లేకపోవడం బాధ్యత రాహిత్యమేనని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడూ ఈ విధంగా అక్రమ కేసులు నమోదు చేయడం జరగలేదని, గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదని, ఇది మంచి పద్ధతి కాదని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు హెచ్చరించారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసు విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధంగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి క్లీన్ చిట్ తో బయటికి వస్తారని నమ్మకం తమకుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేడర్ మొత్తం కాకాణి గోవర్ధన్ రెడ్డి కి అండగా నిలుస్తుందనీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు తెలిపారు. ఈరోజు ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది అప్రజాస్వామ్యకం అని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నాం

### బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, మే 26:**

మైనింగ్ విషయంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలాంటి సంబంధం లేదు. ఎవరో ఇచ్చిన అబద్ధపు వాంగ్మూలం ఆధారంగా కాకాని గోవర్ధన్ రెడ్డి ని అరెస్ట్ చేయడం దుర్మార్గం అని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. రుస్తుం మైన్స్ లో ఎలాంటి అక్రమాలు జరగలేదని మైనింగ్ శాఖ జాయింట్ ఇన్స్పెక్షన్ లో తేలింది,అయినా కక్షపూరితంగా కాకాని గోవర్ధన్ రెడ్డి ని ఈ కేసులో తప్పుడు సెక్షన్ల జోడించి అరెస్టు చేశారు అని అన్నారు.చంద్రబాబు ప్రజలకిచ్చిన వాగ్ధానాల అమలులో విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు అని అన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్సీపీని టార్గెట్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల ఊసు లేదు కానీ మా పార్టీ వారిని వందల మందిని జైలు పాలు చేస్తున్నారు, ఇంత దారుణమైన పాలన ఎన్నడూ చూడలేదు అని అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదు,కక్షసాధింపులు, వేధింపులు, దాడులు, దౌర్జన్యాలతో ఏడాది కాలం గడిపారు అని అన్నారు. వ్యక్తిగత కక్షలు, అరెస్టులు దారుణం ప్రజలన్నీ గమనిస్తున్నారు, తగిన బుద్ధి చెప్పే రోజు అతి త్వరలోనే ఉంది అని అన్నారు. ఈరోజు ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఇది అప్రజాస్వామ్యకం అన్నారు.

# కందుకూరులో యోగాంధ్ర







**కందుకూరు పెన్ పవర్,మే 26**

ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న జూన్-21న జరుగు యోగ డే పురస్కరించుకొని కందుకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బొమ్మ వద్ద యోగ ట్రైనర్స్ చే యోగ ప్రాక్టీసు కార్యాక్రమము నిర్వహించారు. ఈ కార్యాక్రమమునకు మునిసిపల్ కమీషనర్ కొర్రపాటి అనూష, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు వివిధ డిపార్టుమెంట్ల అధికారులు, మునిసిపల్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ అనూష మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస ఉంచి మనసును, తనువును ఏకం చేసే ప్రక్రియే యోగాభ్యాసనం అన్నారు. ఒత్తిడితో కూడిన నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతితో మమేకం అవుతూ యోగా సాధనే దీనికి ఉత్తమ మార్గం అని ఆమె తెలిపారు. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యోగా వలన కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ, ప్రజల్లో దీని పట్ల మరింత ఆసక్తి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజలకు శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి కూడా ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. సంతోషం, ఆరోగ్యం, సంపన్నవంతమైన సమాజ ఆవిష్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. యోగాభ్యాసనం ఇందులో ఒక భాగం అని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఐఐటి తిరుపతిలో ప్రకాశం కళాశాల విద్యార్థులకు ప్రతిష్టాత్మక పరిశోధనా ఇంటర్న్‌షిప్





**కందుకూరు పెన్ పవర్, మే 26:**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్, కందుకూరు చెందిన బి.టెక్ కంప్యూటర్ సైన్స్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విద్యార్థినులు గంగపట్ల మాహితా, చుండూరి సమ్యూక్త చౌదరి, ఐఐటి తిరుపతిలోని కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. సి.హెచ్. విష్ణు పరిశోధన బృందంలో రెండు నెలల కాలానికి పరిశోధనా ఇంటర్న్‌షిప్ సాధించారు. ప్రకాశం కళాశాల మరియు విద్యార్థుల పరిశోధనాపరమైన ప్రతిభకు ఇది విలువైన గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా కాలేజ్ టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇది ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ విద్యా స్థాయికి, పరిశోధనపరమైన విజన్‌కు అద్దం పడే గొప్ప ఘనత. విద్యార్థుల పరిశోధనా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కాలేజీలో ఏఐ ఇన్నోవేషన్ ల్యాబ్ స్థాపించబడింది. అలాగే, గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్ మరియు జర్మన్ రోబోటిక్ సెంటర్‌లతో యం.ఓ.యు లు కుదుర్చుకుని, విద్యార్థుల ప్రయోజనాలపై దృష్టి పెట్టాం అని వివరించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అకడమిక్ డీన్ డా. ముప్పా లక్ష్మణరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రిన్సిపల్ డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ ఐఐటి తిరుపతి వంటి ప్రతిష్టాత్మక పరిశోధన సంస్థలో మా విద్యార్థులు ఇంటర్న్‌షిప్ సాధించడం, కాలేజ్ విద్యా ప్రమాణాల నాణ్యతను ప్రతిబింబిస్తున్నదే కాక, ఇతర విద్యార్థులకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ వరపర్ల హరి బాబు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు విద్యార్థుల తపన, అధ్యాపకుల నిబద్ధత, కాలేజ్ దూరదృష్టిని ప్రతిఫలిస్తాయి. పరిశోధన, అభ్యాస పరంగా ఎదుగుదల కోసం కాలేజీ ఎప్పటికప్పుడు ఉత్తమ వనరులు కల్పిస్తోంది. ఈ ఇంటర్న్‌షిప్ మా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడనుంది అని తెలిపారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని, కళాశాల అధ్యాపక వర్గం మరియు విద్యార్థులు మాహితా సమ్యూక్త చౌదరిలను హృదయపూర్వకంగా అభినందించారు. వారిద్దరూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## జాన్ వెస్లీ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**ఉలవపాడు పెన్ పవర్, మే 26**

మండలంలోని బద్దిపూడి గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటిపర్తి జాన్ వెస్లీ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటిదగ్గరే ఉంటున్నాడనే విషయాన్ని తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం బద్దిపూడి గ్రామంలోని జాన్ వెస్లీ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాన్ వెస్లీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని , అధైర్య పడవద్దని శివరాం భరోసా ఇచ్చారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చేజర్ల వెంకట్రామిరెడ్డి , కందుకూరు నియోజకవర్గం యస్ సి సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర , ఆలూరి ఆనంద్ , కో - ఆపరేటివ్ ఫిషర్ మ్యాన్ సొసైటీ అధ్యక్షులు కుడుముల మోషే , కుడుముల శ్యాంసన్ తదితరులు ఉన్నారు.

## యోగా దినోత్సవంలో ప్రజలను భాగస్వాములను చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదేశం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 26**

యోగా దినోత్సవంలో ప్రజల భాగస్వామ్యం పెంపుపై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా చెప్పాడు. ఈ అంశం పై సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే యోగాసనాలలో మన జిల్లాలో 10 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్స్ చేయించాలని చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అధికారులు చెప్పగా, లక్ష్యం దిశగా దృష్టి సారించాలని కలెక్టరు దిశా నిర్దేశం చేసారు. ట్రైనర్స్ ద్వారా ప్రజలకు శిక్షణ ఇప్పిస్తామని, ఇందులో భాగం గా తొలుత ట్రైనర్స్ కు అవసరమైన శిక్షణను మంగళవారం నుంచి మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని ఎంపిడిఓ లను, మునిసిపల్ కమిషనర్లను ఆమె ఆదేశించారు. జాయింట్ కలెక్టరు ఆర్.గోపాల కృష్ణ మాట్లాడుతూ వచ్చే నెల 2,8, 15వ తేదీలలో ప్రత్యేక ఇతివృత్తాలతో పర్యాటక ప్రాంతాలైన త్రిపురాంతకం ఆలయం, పాకల బీచ్, కొత్తపట్నం బీచ్ లలోనూ భారీస్థాయిలో యోగాసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సిఇఓ చిరంజీవి, శిక్షణా కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ అయిన బిసి కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్,డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకట నాయుడు, సిపిఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. తమ శాఖలకు సంబంధించిన కార్యకలాపాల పైనా జిల్లా అధికారులు తొలుత సమీక్షించారు.

# కుప్పంలో చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ....



**తిరుపతి, మే 26, పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబకొత్త ఇంటి గృహప్రవేశం అంగరంగ వైభవంగా సాగింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో సొంత ఇంటిని నిర్మించుకున్నారు. వేకువ జామున శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి.. కుటుంబ సభ్యులకు కలిసి గృహప్రవేశం చేశారు. ఈ వేడుకకు సుమారు 25 వేల మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు. సొంత నియోజకవర్గంలో ఇల్లు కట్టుకోవాలనే ఆయన చిరకాల కోరిక నెరవేరింది. ఈ వేడుకలు పసుపు కుంకుమలతో మహిళలను ఆహ్వానించడం విశేషం. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ అభిమాన నేత గృహప్రవేశంలో భాగస్వామ్యులయ్యారు. ఈ గృహప్రవేశంతో కుప్పంలో సందడి వాతావరణం నెలకొంది. కొద్ది రోజుల కిందట గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని హంగులతో దీనిని నిర్మించారు.మూడున్నర దశాబ్దాలుగా కుప్పంనియోజకవర్గ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు చంద్రబాబు. అక్కడ సొంత ఇల్లు కట్టుకోవాలని చాలాకాలంగా భావిస్తూ వచ్చారు. స్థానికంగా ఇల్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు సైతం విమర్శలు చేసేవి. అందుకే సొంత ఇంటిని నిర్మించుకోవాలని కొన్నేళ్ల కిందట నిర్ణయించుకున్నారు చంద్రబాబు. కుప్పంలోని శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ పరిధిలోని శివపురం వద్ద రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని హంగులతో ఇంటిని నిర్మించి ప్రారంభోత్సవం చేసుకున్నారు. కాగా శనివారం రాత్రికి చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి కుప్పం చేరుకున్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శనివారం మధ్యాహ్నం అక్కడకు చేరుకున్నారు. పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ లో ఉన్నారు. గృహప్రవేశ ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు.గృహప్రవేశ వేడుకల్లో మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు.. వారి కుమారుడు దేవాన్ష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లోకేష్ దంపతులు కుప్పం చేరుకున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు మూడు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని నేరుగా కుప్పం చేరుకున్నారు. గృహప్రవేశ వేడుకకు భారీగా ఏర్పాట్లు చేశారు. సుమారు 25 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రత్యేకంగా షెడ్లు నిర్మించారు. శనివారం రాత్రి బంధుమిత్రులకు, విఐపి లకు విందు వడ్డించారు. ఇందుకుగాను ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. 25 వేల మంది సాధారణ ప్రజలకు, 2000 మంది వీఐపీలకు భోజనాలు సిద్ధం చేశారు.కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికి ఆహ్వానాలు పంపారు. ప్రతి ఒక్కరూ గృహప్రవేశానికి వచ్చి భోజనం చేసి వెళ్లాలని టిడిపి శ్రేణులకు సూచనలు అందాయి. మరోవైపు పసుపు కుంకుమలు ఇచ్చి మహిళలకు సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించారు. కుప్పంలో పండుగ వాతావరణం లో చంద్రబాబు గృహప్రవేశం జరిగింది. టిడిపి శ్రేణులు తమ సొంత కార్యక్రమంలో భావించి ఏర్పాట్లలో మునిగిపోయాయి.

# మన్యంలో సిరులు కురిపిస్తున్న బిర్యానీ ఆకులు



**విజయనగరం, మే పెన్ పవర్:** వ్యవసాయ దండగ అన్నమాట ఇటీవల ప్రతి నోటా వినిపిస్తుంది. దానికి కారణాలు లేకపోలేదు. సరైన నీటి వసతి లేకపోవడం, ప్రకృతి విపత్తులు, చీడపీడలు, మద్దతు ధర లేకపోవడం, సాగు ప్రోత్సాహం కరువు అవ్వడం వంటి కారణాలతో వ్యవసాయం అంటేనే ఒక రకమైన భావం ఏర్పడింది. రైతులు సైతం ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఎంచుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో సరికొత్త సాగు విధానంలో అడుగుపెట్టిన కొంతమంది రైతులు విజయవంతం అయ్యారు. సంప్రదాయ పంటలకు భిన్నంగా.. అధిక ఆదాయం ఇచ్చే పంటలను పండించి లక్షలు, కోట్లు ఆర్జించిన వారు ఉన్నారు. అటువంటి వారు మిగతా వారికి ఆదర్శంగా మారుతున్నారు.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఉత్తర్ దినాజ్ పూర్ జిల్లా లఖిపూర్ గ్రామానికి చెందిన సుకుమార్ బర్మన్ అనే యువరైతు వినూత్నంగా ఆలోచించాడు. 2007లో తొలిసారి బిరియాని ఆకు సాగు మొదలుపెట్టాడు. తనకున్న నాలుగు ఎకరాల్లో.. ఒక ఎకరాను బిరియాని ఆకు కోసం వదిలేశాడు. నాటిన మొక్కలు మూడేళ్ల తర్వాత చెట్లుగా ఎదిగాయి. వాటిని విక్రయిస్తే క్వింటా రూ.2500 వరకు పలికింది. బియ్యం క్వింటా వెయ్యి రూపాయలు కూడా రాని రోజులు ఇవి. ఆ లాభంతో ఉబ్బితబ్బిబైన సుకుమార్ బర్మన్ ఇతర రైతులను అటువైపు ప్రోత్సహించాడు. దీంతో ఆ జిల్లా వ్యాప్తంగా బిర్యానీ ఆకు సాగు విస్తరించింది. ఎకరా పొలంతో మొదలుపెట్టిన సాగు.. ఎనిమిది వందల ఎకరాలకు చేరింది. 100 కోట్ల టన్నుల దాకా దిగుబడి వస్తోంది. చెట్లనుంచి దూసిన ఆకులను గ్రేడ్లను బట్టి విభజించి ఎండబెట్టే బాధ్యత మహిళదే. దీంతో మహిళలకు కూడా ఉపాధి దొరుకుతుంది. బిర్యానీ ఆకు సాగులో ప్రతి మూడేళ్లకు ఒకసారి రైతు 5 లక్షల వరకు లాభ పొందుతున్నాడు. రైతులంతా కలిసి దీన్ని సుమారు 400 కోట్ల పరిశ్రమగా మార్చారు అంటే.. ఏ స్థాయిలో మార్పు చేశారో అర్థం అవుతోంది.పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన గూడలు అధికంగా ఉండేవి. 15 ఏళ్లు వచ్చేసరికి బాలికలకు అక్కడ వివాహం చేసేవారు. బాలురు సైతం చిన్న చిన్న పనులకు బయటకు వెళ్లేవారు. అటువంటిది ఇప్పుడు ఆ గిరిజన గ్రామాల్లో బాల్యవివాహాలు తగ్గాయి. బాలికలతో పాటు బాలురు విశాఖతో పాటు విజయనగరంలో పాలిటెక్నిక్ డిప్లమోలలో చేరుతున్నారు. దానికి కారణం ప్రకృతి వ్యవసాయం. పార్వతీపురం మన్యం జిల్లాలోని ఓ 30 గిరిజన గూడల్లో ఆర్ట్స్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రకృతి వ్యవసాయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించింది. పూర్తిగా మట్టిలోని సహజ పోషకాలను నమ్మి చేసేదే ఈ తరహా వ్యవసాయం. ఓ పంట కింద అంతర్ పంటలను వేస్తూ.. అవి పరస్పర పోషకాలుగా మారేలా చూస్తారు. ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి ఆగస్టు దాకా ఖాళీగా ఉండే పంట పొలాల్లో వంగ, బీర, సొర తదితర కూరగాయల సాగు చేపడుతున్నారు. ఇక్కడ రైతులు ఎకరం పొలంలోనే ఏడాదికి 25 రకాల పంటలను వేస్తున్నారు. ఏటా ఎకరాకు మూడు లక్షల రూపాయల ఆదాయం వస్తుండడంతో తమ పిల్లలను చదువుకు ప్రోత్సహిస్తున్నారుఅంతరించిపోతున్న బార్లీ సాగును ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశాడు సెతాన్ దుర్జేయ్ అనే యువకుడు. లద్దాక్ ప్రాంతంలో బార్లీ పంట విస్తారంగా పండేది. అయితే బార్లీ పంట సాగు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు లభించేది కాదు. దీంతో భారత సైనికుల దగ్గర బరువులు మోసే పోర్టర్ గా మారాడు. ఉత్తర భారత దేశంలో బార్లీ సూప్ లకు ఉండే డిమాండ్ చూసాడు. ఈ నేపథ్యంలో లద్దాక్ ప్రాంతంలో పండే బార్లీ ని.. ఎండు జున్నులకు వివిధ మూలికలను చేర్చి.. సూప్ మిక్స్ లను తయారుచేసి విక్రయించాడు. వాటికి మంచి ఆదరణ దక్కడంతో సియాచిన్ నేచరల్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశాడు. స్టార్ టాప్ కంపెనీగా ప్రారంభమైన దాని ప్రస్థానం.. ప్రతి బార్లీ రైతు కుటుంబంలో వెలుగు నింపుతోంది. సాగు గిట్టుబాటు అవుతోంది.

## ‘సర్దార్ 2’ నుంచి హీరో కార్తి పవర్ ఫుల్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

**పెన్ పవర్:** హీరో కార్తి ‘సర్దార్’ సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సర్దార్ 2 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్ గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు.ఈ రోజు హీరో కార్తి బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కార్తి మ్యాసీవ్ మిషన్ గన్ పట్టుకొని రగ్గడ్ లుక్ లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. సినిమాలో కార్తి క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా ఉండబోతోందో ఈ పోస్టర్ తెలియజేస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. %ూా% పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.తారాగణం: కార్తి, ఎస్ జె సూర్య, మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్

# మహానాడులో టీడీపీ బిగ్ స్కెచ్...



**కడప, మే 26, పెన్ పవర్:** కడపజిల్లాలో ఫ్యాన్ ముక్కలవుతోందా? వైయస్సార్ కుటుంబ హవా తగ్గుతోందా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కడప అంటే ముందుగా గుర్తొచ్చేది వైయస్సార్. రాజకీయంగా మిగతా ప్రాంతాల్లో ఎలా ఉన్నా.. కడప జిల్లా అనేసరికి వైయస్ కుటుంబ అభిమానులు ఎక్కువగా ఉండేవారు. అందుకే అక్కడ రాజశేఖర్ రెడ్డి ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. తరువాత జగన్ నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షిఫ్ట్ అయింది. కానీ మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. అప్పటివరకు బలంగా కనిపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమేపి బలహీనపడడం ప్రారంభించింది. ఇప్పుడు ప్రత్యర్థులు సవాల్ విసిరుతుండడంతో కనీసం సమాధానం చెప్పేవారు కూడా కడపలో కరువవుతున్నారు.అధికారంతో సంబంధం లేకుండానే కడప జిల్లాలో వైయస్సార్ కుటుంబ హవా నడిచేది. కాంగ్రెస్ పార్టీని విభేదించి కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేశారు జగన్మోహన్ రెడ్డి. దాదాపు ఐదున్నర లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తిరుగులేని విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో జిల్లాలో క్లీన్ స్వీప్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి ప్రభంజనం సృష్టించింది. పది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడింట విజయం సాధించింది. అయితే ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అక్కడ కష్టాలు ప్రారంభమయ్యాయి. అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండా అన్ని నియోజకవర్గాల్లో టిడిపి కూటమి పట్టు బిగించడం ప్రారంభించింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మౌనం దాల్చుతున్నారు. మరికొందరైతే పార్టీకి గుడ్ బై చెబుతున్నారు.అధికారంలో ఉన్నన్నాళ్లు విభేదాలు కనిపించలేదు కానీ.. ఎప్పుడైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఎదురైందో.. అప్పటినుంచి అన్ని నియోజకవర్గాల్లో విభేదాలు బయటపడ్డాయి. సహజంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఇక్కడ బలంగా ఉంది. కానీ ఆ పార్టీ ద్వారా పదవులు దక్కించుకున్న వారు మాత్రం గుడ్ బై చెబుతున్నారు. దీంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసేవారు కరువవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవులకు ఇటీవల రాజీనామా చేశారు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం. కేవలం పార్టీలో తలెత్తిన విభేదాలతోనే దూరమయ్యారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ చంద్ర సైతం పార్టీకి రాజీనామా చేశారు. కడపలో ఒకేసారి ఎనిమిది మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. ఉమ్మడి జిల్లాలో పది నియోజకవర్గాల్లో కూడా అదే పరిస్థితి ఉంది.ఈనెల 27 నుంచి కడపలో మహానాడు జరగనుంది. ఈ వేదికపై కడప ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ టిడిపిలో చేరే పరిస్థితి కనిపిస్తోంది. దాదాపు అన్నిచోట్ల నేతలతో రాయబారాలు నడుస్తున్నాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ పడటం ఖాయం. అయితే మహానాడు దృష్ట్యా చాలామంది పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనతో ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సమాచారం ఉంది. కానీ ఎటువంటి చర్యలకు దిగకపోవడం విశేషం.

# టీ03 డీ03 తో విజయసాయిరెడ్డి...

## వైరల్ గా మారిన వీడియో



**విజయవాడ, మే 26 పెన్ పవర్:** రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు జరుగుతోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని అధికారులు ప్రశ్నించారు. వారిలో విజయసాయి రెడ్డి కూడా ఉన్నారు. అయితే.. ఆయన విచారణకు హాజరయ్యే ముందు టీడీపీ కీలక నేతతో భేటీ అయ్యారనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది.లిక్కర్ స్కామ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నాయకులు, అధికారులను ప్రశ్నించింది. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సహా మరికొందరిని అరెస్టు చేసింది. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. తాజాగా విజయసాయికి సంబంధించి సంచలన విషయం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు హాజరు కాబోయే ముందు రోజు సాయంత్రం.. విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ కీలక నేత టీడీ జనార్ధన్‌ను కలిసినట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీడీ జనార్ధన్, విజయసాయి రెడ్డి ఒకరి వెంట ఒకరు.. ఒక ఇంట్లోకి వెళ్లడం, ఆ తర్వాత ఎవరికి వారుగా బయటకు వచ్చి వేర్వేరు కార్లలో వెళ్లడానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డికి టీడీపీనేతలతో సంబంధం ఉన్న వీడియోను వైసీపీ నేతలు బయటపెట్టారు. ఇటీవల వైఎస్ జగన్ కూడా విజయసాయిరెడ్డి చంద్రబాబుతో విజయసాయిరెడ్డి లాలూచీ పడ్డారని ఆరోపించిన నేపథ్యలో ఈ వీడియో ప్రాధాన్యత సంతరించకుంది. విజయసాయిరెడ్డికి టీడీపీ నేతలు టచ్ లో ఉన్నారని తెలియజేసేందుకు ఈ వీడియోను వైసీపీ నేతలు విడుదల చేసినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కై విజయసాయిరెడ్డి తన పదవులకు రాజీనామా చేశారన్న దానికి కూడా ఈ వీడియో ఒక ఉదాహరణ అని వైసీపీ నేతలు చెబుతున్నారు. విజయసాయిరెడ్డిని లోబర్చుకున్న టీడీపీ నేతలు ఆయనను కలసి జగన్ పై కావాలని మద్యం స్కాం కు సంబధించి ఆరోపణలు చేశారని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే ఏడుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ చేసిన పోలీసులు ఈ కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిధున్ రెడ్డితో పాటు అవినాష్ రెడ్డి తో పాటు జగన్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇందులో మిధున్ రెడ్డికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. అసలు ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి పేరును బయటపెట్టింది విజయసాయిరెడ్డి. ఆయన ఆ పేరు బయటపెట్టిన తర్వాత మాత్రమే కేసులో మరింత వేగం పెరిగింది. రాజ్ కేసిరెడ్డితో పాటుగా తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. . అయితే విజయసాయిరెడ్డిని కూడా సిట్ అధికారులు విచారణకు పిలిచిన సమయంలో తెలుగుదేశం పార్టీ కి చెందిన కీలక నేత, చంద్రబాబు నాయుడుకు అత్యంత ఆప్తుడు అయిన తొండెపు దశరథ జనార్ధన్ విజయసాయిరెడ్డితో సమావేశమవ్వడం ఈ వీడియోలో కనిపిస్తుంది. వైర్ పత్రిక కథనం కూడా ఈ విషయాన్ని ప్రచురించింది. దీంతో మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి టీడీపీ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టింగ్ లు పెడుతున్నారు. కావాలని జగన్ తో పాటు ఆయన కోటరీగా చెప్పుకునే వారిని ఇబ్బంది పెట్టేందుకు విజయసాయిరెడ్డి టీడీపీ చేతిలో పావుగా మారారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సిట్ విచారణకు హాజరయ్యే ఒకరోజు ముందు టీడీపీ నేత తొండెపు దశరథ జనార్ధన్ తో విజయసాయిరెడ్డి మాట్లాడటం, తర్వాత ఆయన బయటకు వచ్చి రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు చెప్పడంతో పాటు కోటరీ గురించి కూడా ప్రస్తావించడం వంటి అంశాలను కలగలిపి ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మార్చి 11 సాయంత్రం 5:49 గంటలకు విజయసాయి రెడ్డి.. తాడేపల్లిలోని పార్క్ విల్లేలో.. విల్లా నెం. 27లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విల్లా ప్రముఖ నిర్మాత ఆది శేషగిరిరావుదని సమాచారం. విజయసాయి రెడ్డి లోపలికి వెళ్లిన కొద్ది సేపటికి.. టీడీ జనార్ధన్ అదే విల్లాలోకి వెళ్లారు. సుమారు 45 నిమిషాల పాటు వారిద్దరూ ఆ ఇంట్లోనే భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. సాయంత్రం 6:50 గంటలకు విజయసాయి రెడ్డి బయటకు రాగా.. ఆ వెంటనే జనార్ధన్ కూడా విల్లా నుంచి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి.లిక్కర్ స్కామ్ కేసు విచారణకు హారజరు కావడానికి కొన్ని గంటలు ముందు ఈ భేటీ జరగడం పలు అనుమానాలకు దారితీస్తోందని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలు తరువాత.. విజయసాయి రెడ్డి సీఐడీ విచారణకు హాజరైనట్టు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి నుంచి జగన్ మీడియా సమావేశంలో విమర్శలు చేసిన తర్వాత ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. దీంతో పాటు త్వరలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరి పదవులు పొందుతారన్న ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతుంది. మొత్తం మీద జగన్ చేసిన ఆరోపణలకు అద్దం పడుతూ సాయిరెడ్డితో తొండెపు దశార్ధన్ కలిసిన వీడియో బయటకు రావడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతుంది.

విచారణ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# పల్నాడులో ప్రతీకారాలు..

**గుంటూరు, మే26 పెన్ పవర్:** పల్నాడు జిల్లా.. సున్నితమైన ప్రాంతం. అందులోనూ మాచర్ల నియోజకవర్గం అత్యంత సున్నితమైనది. ఇక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. ఫ్యాక్షన్ గొడవలు నిత్యం జరుగుతాయి. తాజాగా ఆధిపత్య పోరు కారణంగా.. ఇద్దరు టీడీపీ నాయకులను దారుణంగా చంపేశారు. పల్నాడు ప్రాంతం మరోసారి ఉలిక్కిపడింది. వెల్దుర్తి మండలంలో ఆధిపత్య పోరు ఇద్దర్ని బలి తీసుకుంది. బోదిలవీడులో జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు అనే అన్నదమ్ములిద్దరిని కారుతో ఢీకొట్టి హతమార్చారు. అత్యంత సమస్యాత్మక గ్రామం గుండ్లపాడుపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతోనే హత్యలు జరిగాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు హత్యలు ముందస్తు వ్యూహంలో భాగంగానే జరిగినట్టు తెలుస్తోంది.గుండ్లపాడు గ్రామానికి చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు.. తెలంగాణలోని నక్కలగూడెంకు ఓ శుభకార్యానికి వెళ్లారు. మొత్తం నాలుగు ద్విచక్ర వాహనాలపై 8 మంది వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని అందరూ గుండ్లపాడుకు బయలుదేరారు. అయితే.. మాచర్ల నుంచి గ్రామానికి వెళ్లే క్రమంలో రెండు బైక్‌లు కొంత ముందుగా వెళ్లాయి. ఆ తర్వాత జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు బయలుదేరారు. వీరి వెనకాల జవిశెట్టి వెంకటేశ్వర్లు అల్లుడు, మరొకరు వస్తున్నారు.వీరందరికంటే ముందు గుండ్లపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై వెళుతూ.. వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు హంతకులకు తెలియజేశారు. ఈ సమాచారం ఆధారంగా.. తొలుత రెండు ద్విచక్ర వాహనాలు వెళ్లిన తర్వాత.. మూడో బైక్‌పై వస్తున్న అన్నదమ్ములిద్దరిని కారుతో గుద్ది చంపేశారు. కోటేశ్వరరావు కొనఊపిరితో ఉన్నాడని గుర్తించి.. రాయితోమోది చంపేశారు. వెనుకగా వస్తున్న వారిని చూసి హంతకులు పరారయ్యారు. హంతకులకు సమాచారం ఇచ్చిన వ్యక్తి కూడా తన వాహనాన్ని అక్కడే పడేసి పారిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.గుండ్లపాడు.. సున్నితమైన గ్రామం. ఇక్కడ గొడవలు జరగకుండా పోలీసులు అనేక చర్యలు చేపట్టారు. స్వయంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పల్లె నిద్ర చేశారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలని హితబోధ చేశారు. అయినా ఫలితం లేదు. వర్గపోరు ఆగలేదు. టీడీపీ కార్యకర్త చంద్రయ్య హత్య జరిగిన నాటి నుంచి గ్రామంలో పోలీసుల పికెట్ కొనసాగుతోంది. అయినా గొడవలు జరుగుతూనే ఉన్నాయి.ఈ గ్రామంలో ఏప్రిల్‌లో ఫ్లెక్సీ వివాదం రాజుకుంది. అప్పటినుంచీ శాంతిభద్రతలు అదుపులో లేవనే టాక్ వినిపిస్తోంది. వర్గపోరు నివురుగప్పిన నిప్పులా ఉంది. పోలీసులు ముందే ఈ విషయాన్ని గ్రహిస్తే.. ప్రాణాలు పోయేవి కావని అంటున్నారు. ఈ హత్యలపై స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. టీడీపీలోనే ఉంటూ కొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకే వారిని దూరం పెట్టానని, వీరికి పిన్నెల్లి సోదరులు వత్తాసు పలకడంతో జంట హత్యలు చేసినట్లుగా ఆయన ఆరోపించారు.

## ఐపీఎల్ ధరను చూసి ఎవరూ ఎక్కువ కష్టపడరు: వెంకటేశ్ అయ్యర్‌కు రహానె సపోర్ట్

- వెంకటేశ్ అయ్యర్ ఆటతీరుపై కోల్‌కతా కెప్టెన్ రహానె స్పందన
- ధర ఎక్కువైనా, తక్కువైనా ఆటగాడి ప్రవర్తనలో మార్పుండదని వెల్లడి
- రూ.20 కోట్లు ఇచ్చినా రెట్టింపు కష్టపడరన్న రహానె
- వచ్చే సీజన్‌లో బలంగా పుంజుకుంటామని రహానె ధీమా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో ఒక ఆటగాడికి లభించే ధర, మైదానంలో ఆ ఆటగాడు కనబరిచే ప్రదర్శనపై ఎలాంటి ప్రభావం చూపదని కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు కెప్టెన్ అజింక్య రహానె అభిప్రాయపడ్డాడు. ఈ సీజన్‌లో తమ జట్టు వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో రహానె ఈ వ్యాఖ్యలు చేశాడు. అయ్యర్‌కు మద్దతుగా నిలిచాడు.

గత ఏడాది ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు, ఈ ప్రస్తుత సీజన్‌లో మాత్రం ఆశించిన స్థాయి ప్రదర్శన చేయలేకపోయింది. ముఖ్యంగా, మెగా వేలంలో రూ.23.75 కోట్లు భారీ మొత్తానికి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్, ఈ సీజన్‌లో కేవలం 142 పరుగులు మాత్రమే చేసి, 20.28 సగటుతో నిరాశపరిచాడు. దీనిపై రహానె మాట్లాడుతూ, "ఒక ఆటగాడికి రూ.20 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ మొత్తం ఇచ్చారని ఎవరూ రెట్టింపు కష్టపడరు. అలాగే, రూ.కోటి, రూ.2 కోట్లు లేదా రూ.3 కోట్లు మాత్రమే తీసుకుంటున్నామని ఏ ఆటగాడూ మ్యాచ్‌ను తేలికగా తీసుకోరు. మైదానంలోకి దిగిన తర్వాత ఆటగాళ్లందరి ప్రవర్తన ఒకేలా ఉంటుంది, అదే ముఖ్యం" అని స్పష్టం చేశాడు. వెంకటేశ్ అయ్యర్ గురించి ప్రస్తావిస్తూ, "ఒక ఆటగాడిగా మన నియంత్రణలో ఉన్న అంశాలపైనే దృష్టి సారిస్తాం. వెంకటేశ్ అయ్యర్ కూడా అదే విధంగా దృష్టి సారించాడు. అతని ప్రవర్తన చాలా బాగుంది. ప్రదర్శనలో ఒడిదొడుకులు అనేవి ఏ ఆటగాడికైనా సహజమే. దీనికి ఆటగాడి ధర కారణం కాదు. ధర గురించి అతను ఆలోచిస్తాడని నేను అనుకోవడం లేదు" అని రహానె తెలిపాడు. ఈ సీజన్‌లో కోల్‌కతా జట్టు వైఫల్యాలపై కూడా రహానె స్పందించాడు. గతేడాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రింకూ సింగ్, రస్సెల్, రమణ్ దీప్ సింగ్ వంటి ఆటగాళ్లు కూడా ఈసారి ఆశించిన మేర రాణించలేకపోయారు. దీనిపై రహానె మాట్లాడుతూ, "ఒక ఛాంపియన్‌షిప్‌ను గెలవడం, ఆ తర్వాత దానిని నిలబెట్టుకోవడం అంత సులభమైన విషయం కాదు. జట్టుగా మేం మా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నించాం. కానీ కొన్నిసార్లు వైఫల్యాలు తప్పలేదు. వచ్చే సీజన్‌కు మరింత బలంగా తిరిగి వస్తాం" అని ఆశాభావం వ్యక్తం చేశాడు.

## 24 గంటల్లో ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్‌కు: టాస్‌కు 10 నిమిషాల ముందు లాహోర్‌కు రజా





**హైదరాబాద్ పెన్ పవర్:** జింబాబ్వే స్టార్ క్రికెటర్ సికందర్ రజా డెడికేషన్ కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ వరల్డ్ క్లాస్ ఆల్ రౌండర్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు ఒక యుద్ధమే చేశాడు. ఒక్క రోజులోనే ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్ కు వచ్చి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఆడాడు. ఈ క్రమంలో కేవలం టాస్ కు 10 నిమిషాల ముందు అతను పాకిస్థాన్ లో అడుగుపెట్టడం విశేషం. అంతేకాదు వచ్చినందుకు పూర్తి న్యాయం చేశాడు. తమ జట్టు లాహోర్ ఖలందర్స్ కు విజయాన్ని అందించాడు. క్వెట్టా గ్లాడియేటర్స్ తో జరిగిన ఉత్కంఠ ఫైనల్లో చివర్లో 7 బంతుల్లోనే 22 పరుగులు చేసి టైటిల్ అందించాడు. నాలుగు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్, జింబాబ్వే జట్ల మధ్య టెస్ట్ సిరీస్ శనివారం (మే 24) ముగిసింది. ఆదివారం (మే 25) క్వెట్టా గ్లాడియేటర్స్,లాహోర్ ఖలందర్స్ జట్ల మధ్య పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. లాహోర్ ఖలందర్స్ తరపున ఆడుతున్న సికిందర్ రాజా పాక్ లీగ్ ఫైనల్ కోసం ఆ రోజే ఇంగ్లాండ్ నుంచి బయలుదేరాడు. ఈ క్రమంలో బర్మింగ్‌హామ్‌లో డిన్నర్.. దుబాయ్‌లో బ్రేక్ ఫాస్ట్.. అబుదాబిలో లంచ్ చేసి ఎట్టకేలకు మ్యాచ్ సమయానికి పాకిస్థాన్ చేరుకున్నాడు.

కేవలం 24 గంటల్లో రాజా ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్ కు చేరుకోవడం ఆశ్చర్యకరంగా మారింది. ఒకవేళ రాజా సమయానికి చేరుకోపోతే అతని స్థానంలో లాహోర్ ఖలందర్స్ షకీబ్ అల్ హసన్‌ను ఆడించి ఉండేది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్లో క్వెట్టా గ్లాడియేటర్స్ పై లాహోర్ ఖలందర్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన క్వెట్టా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 90 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లాహోర్ 19.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసి గెలిచింది.

## ఇండియా, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్.. లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?






**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు నెల రోజుల సమయం కూడా లేదు. మరో 25 రోజుల్లో ఈ మెగా సిరీస్ ప్రారంభం కానుంది. 2025–2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఈ సిరీస్ కు ఇప్పటికే భారత టెస్ట్ జట్టును బీసీసీఐ శనివారం (మే 24) ప్రకటించింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును అనౌన్స్ చేసింది. మరోవైపు ఇంగ్లాండ్ ఇటీవలే జింబాబ్వే జట్టుతో ఏకైక టెస్ట్ ముగించుకుంది. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉన్న భారత క్రికెటర్లు.. ఈ మెగా టోర్నీ ముగిసిన వెంటనే ఇంగ్లాండ్ కు బయలుదేరనున్నారు.

ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

**లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?**

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఇక లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ప్రస్తుతం ఐపీఎల్ హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**

**1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్**
**2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్**
**3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్**
**4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్**
**5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్)**

# 60 ఏజ్‌లో ఈ సాహసాలేంటి భాయ్?



60 ప్లస్‌లోను భారతీయ హీరోలు చేస్తున్న సాహసాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. టాలీవుడ్ లో నలుగురు అగ్ర హీరోలు, బాలీవుడ్ లో అరడజను స్టార్ హీరోలు కూడా ఇప్పటికే 60 ఏజ్ కు చేరుకున్నారు. అయినా ఇప్పటికీ ఇండస్ట్రీలో హవా సాగించేందుకు వారు చేయని ప్రయత్నాలు లేవు. అమితాబ్, రజనీకాంత్ లాంటి వెటరన్లు ఏజ్ లెస్ స్టార్లుగా ఏల్తుంటే, ఆ ఇద్దరినీ అనుసరించేందుకు ఇతర స్టార్లు ప్రయత్నిస్తున్నారు.

అదంతా సరే కానీ 60 ఏజ్ లో కూడా ఖాన్‌ల త్రయం బాలీవుడ్ ని ఇంకా తమ కబంధ హస్తాల్లో బంధించాలని అనుకోవడం సరైనదేనా? ఇది ఇంకా ఎంత కాలం కొనసాగుతుంది? ఆ ముగ్గురు ఖాన్ లలో ఇప్పటికే ఫిట్ నెస్ పై శ్రద్ధ తగ్గింది. ఇటవలి వరుస విజయాల నేపథ్యంలో షారూఖ్ కొంతవరకూ ఫిట్ గా ఉండేందుకు జిమ్ముల్లో శ్రమిస్తున్నాడు కానీ, వరుస వైఫల్యాలతో ఉన్న సల్మాన్ ఖాన్, ఫ్యామిలీ డ్రామాలో ఉన్న అమీర్ ఖాన్ ఇప్పటికే తమ శరీరాకృతిపై పట్టు వదిలేసారు. వీళ్లు జిమ్ చేస్తున్నట్టు కనిపించడం లేదు. ఇక సల్మాన్ భాయ్ ఇటీవల పెద్ద బాన పొట్టతో కనిపించి నిజంగా అభిమానులకు షాకిచ్చాడు. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హత్యా బెదిరింపుల తర్వాత సల్మాన్ పూర్తిగా మారిపోయాడు. అతడి మారిన రూపం ఇప్పుడు భయపెడుతోంది. ఇలాంటి సమయంలో అతడు ఒక యుద్ధ వీరుడిగా, సైనికుడిగా నటిస్తుండడం చర్చగా మారింది. మురుగదాస్ తో సికందర్ దారుణ వైఫల్యం తర్వాత విజయమే పరమావధిగా అతడు ఇప్పుడు ఒక దేశభక్తి కథను ఎంచుకున్నాడు. ఈ చిత్రం 2020 లో జరిగిన గాల్వన్ వ్యాలీ సంఘర్షణ , కల్నల్ బికుమల్లా సంతోష్ బాబు బలిదానం ఆధారంగా రూపొందుతోంది. అపూర్వ లఖియా దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే . ఈ చిత్రం నిజ జీవిత హీరో, దేశభక్తుడి కథ ఆధారంగా రూపొందుతుండడంతో సల్మాన్ చాలా శ్రమించాల్సి ఉంటుంది. పైగా ఆక్సిజన్ అందని లేహ్ (హిమచల్ ప్రదేశ్) వంటి చోట్ల షూటింగుకు వెళ్లాలంటే అతడిలో ఇంకా ప్రిపరేషన్ చాలా అవసరం.

వాస్తవ ఘటన ఆధారంగా తెరకెక్కే చిత్రమిది. గాల్వాన్ లోయలో సైనికుల పోరాటం చాలా భిన్నమైనది. కొందరు చైనీ సైనికులపై భారత సైనికులు విరుచుకుపడి మల్లయుద్ధం చేసారు. మారణాయుధాలతో కాకుండా పిక్కబలం చూపించి ప్రత్యర్థులను మట్టి కరిపించిన వీరుల కథ. ఘటనా స్థలిలో రాళ్లు రప్పలు, కర్రలతో బాదుకుని మరీ పోరాడారు. నిజానికి ఇది రెగ్యులర్ వార్ డ్రామాతో పోలిస్తే భిన్నమైనది. ఇది వీరోచితంగా పోరాడే %-%సుల్తాన్%-%(సల్మాన్ నటించినదే) కథలాంటిది. ఇందులో సల్మాన్ భాయ్ రాణించేందుకు ఆస్కారం ఉంది. కానీ ఎత్తయిన పర్వతాల్లో ఆక్సిజన్ అందని చోట నిలబడి మల్ల యుద్ధం చేయాలంటే సల్మాన్ భాయ్ చాలా వరకూ ఆక్సిజన్ శిక్షణ తీసుకోవాలి. అలాగే తన బరువు తగ్గి పూర్తిగా ఫిట్ గా మారేందుకు చాలా శ్రమించాల్సి ఉంటుందని విశ్లేషిస్తున్నారు. మరి భాయ్ అలాంటి శ్రమకు సిద్ధంగా ఉన్నాడా? 60 వయసులో ధైర్యసాహసాలు ప్రదర్శించే దేశభక్తుడి పాత్రలో సల్మాన్ నటిస్తుండడం అభిమానులను నిజంగా ఎంతగానో ఎగ్జయిట్ చేస్తోంది.



సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించచడం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com